॥ " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన ॥ 20.03.2021 ॥

01. పల్లవి : ఇతడే యతడు గాబోలేలిక బంటును నైరి ।
మితిలేని రాఘవుడు మేటి హనుమంతుడు ॥ ॥ ఇతడే ॥

02. చరణం : జలధి బంధించి దాటె చలపట్టి రాఘవుడు ।
అలరి వూరకే దాటె హనుమంతుడు ।
అలుకతో రావణుని యదటణచెనతడు ।
తలచి మైరావణుని దండించె నితడు ॥ ॥ ఇతడే ॥

03. చరణం : కొండ వెల్లగించె దొల్లి గోవర్ధనుడతడు ।
కొండతో సంజీవి యెత్తె కోరి ఇతడు ।
గుండు గరచె నహల్య కొరకు సీతాపతి ।
గుండు గరగగ పాడె కోరి ఇతడు ॥ ॥ ఇతడే ॥

04. చరణం : అంజనాచలము మీద నతడు శ్రీ వేంకటేశు ।
డంజనీతనయుడాయ అనిలజుడు ।
కంజాప్తకుల రామఘనుడు తానును దయా - ।
పుంజమాయ మంగాంబుధి హనుమంతుడు ॥ ॥ ఇతడే ॥

- - -